మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 16 జూన్ 2024 పేజీలు 8

## పాలమూరు, పేటకు కొత్త కలెక్టర్లు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నారాయణపేట మహబూబ్‌నగర్ జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కలెక్టర్ల బదిలీలలో భాగంగా ఇక్కడ కూడా కలెక్టర్లకు స్థాన చలనం కలిగింది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బి.విజయేంద్ర నియమితులైయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్న ఆమె మహబూబ్‌నగర్‌కు బదిలీపై వచ్చారు. నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా సిక్త పట్నాయక్ నియమితులైయ్యారు. 2014 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఈమె హన్మకొండ నుండి నారాయణపేటకు వచ్చారు. పేట కలెక్టర్‌గా పనిచేస్తున్న కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు.




## నూతన కలెక్టర్‌గా బడావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వంశనివారం 20 మంది జిల్లా కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ స్థానంలో మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న బడావత్ సంతోష్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.





## వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి నియమితులయ్యారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆదర్శ్ సురభి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తొలిసారిగా వనపర్తి కలెక్టర్‌గా నియమితులయ్యారు. వనపర్తి జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న తేజస్ నందలాల్ పవార్ సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. 2018 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆదర్శ్ సురభి ప్రస్తుతం ఖమ్మం జిల్లా మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం చేపట్టిన ఐఏఎస్ ల బదిలీలలో భాగంగా ఆదర్శ్ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్ గా నియమించారు. 2023 ఫిబ్రవరి 1వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్ బాధ్యతలు చేపట్టారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2024లో పార్లమెంట్ ఎన్నికలను ఆయన పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేశారు.

### విద్యార్థుల ఆత్మ బలిదానాలమీదనే

## ఈ రోజు రాష్ట్రంలో కళాశాలలు

**- ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ 2023-24 ట్రెడిషనల్‌డే సందర్భంగా ముఖ్య అతిథిగా ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్, పర్యాటకశాఖ మంత్రిజూపల్లి కృష్ణ రావు పార్లమెంటు సభ్యులు మల్లు రవి శాసన మండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మరియు నాగరకర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమములో జ్యోతి ప్రజ్వలన తరువాత ముఖ్య అతిథి, మంత్రివర్యులు ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్, పర్యాటకశాఖ శ్రీ జూపల్లి కృష్ణ రావు ను ప్రభుత్వ వైద్య కళాశాల, నాగరకర్నూల్ ప్రిన్సిపాల్ డా.యం.రమాదేవి సన్మానించారుతదుపరి నూతనంగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు డా.మల్లు రవి నిసన్మానించారు యం.పి.మల్లు రవి

మిగతా 2లో

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

## ఉపేక్షించేది లేదు

- చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైన చర్యలు తప్పవు
- చిన్న పొర్ల ఘటనలో ఐదుగురు రిమాండ్
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై సస్పెండ్
- నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అంతేకాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైన చట్ట ప్రకారం చర్యలు తప్పవని నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో నిందితులను ప్రవేశపెట్టి జ్యూడిషల్ రిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఎస్సై శ్రీనివాసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఈనెల 13న ఊట్కూరు మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో భూతగాదాల నేపథ్యంలో గువ్వలి సంజీవ్(28) అనే యువకుడిని దయాధులు పొలం దగ్గర కర్రలు రాళ్లతో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రగాయలు కావడంతో మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బాధితుడు మృతి చెందినట్లు తెలిపారు. ఎర్ర గండ్ల లక్ష్మప్పకు బాలమ్మ తిప్పమ్మ ఇద్దరు భార్యలు మొదటి భార్య బాలమ్మకు ఎర్రగండ్ల సంజప్ప రెండో భార్యకు పెద్ద సౌరప్ప చిన్నసౌరప్ప సంతానం ఉన్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా లక్ష్మప్ప

మిగతా 2లో



## ఈ రోజు రాష్ట్రంలో కళాశాలలు

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతూ ఇక్కడ ఉన్న కళాశాల వసతులను కొనియాడుతూ విద్యార్థులను బాగా చదువుకుని వైద్య వృత్తికి పేరు తేవాలని, రోగ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు మరియు ప్రభుత్వము నుండి అందే సహాయము గురించి ఎల్లవేళలా ముందుంటానని హామీ ఇవ్వటం జరిగినది. మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్ని కళాశాలలు ఏర్పాటు చేయడానికిగల కారణాలు తెలంగాణా ఉద్యమంలో విద్యార్థుల ఆత్మ బలిదానాలమీదనే ఈ రోజు రాష్ట్రంలో కళాశాలలు ఏర్పాటు చేయుటకు దోహద పడ్డాయని అన్నారు విద్యార్థులువైద్య వృత్తిలో నైపుణ్యం సాధించి చదివించిన తల్లిదండ్రులకు సహకరించి మరియు కళాశాలకు పేరు తెచ్చుటకు తమ వంతు కృషి చేయాలని అన్నారు కార్యక్రములో విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి తోటి వారి మన్ననలను పొందినారు మరియు కళాశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించారు.

## ఉపేక్షించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

తనకున్న 9 ఎకరాల వ్యవసాయ పొలం బాగా పరిష్కారం చేయగా భాగ పరిష్కారం సక్రమంగా జరగలేదని తరచూ గొడవలు జరుగుతుండేవని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 13న వ్యవసాయ పొలం దగ్గర గువ్వలు సంజప్ప అనే యువకుడు పొలం దున్నుతుండగా దాయాదులు ముకుమ్మడిగా దాడి చేసినట్లు వివరించారు. ఈ సంఘటనలో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. యువకుడి పై దాడి చేసి మృతికి కారకులైన చిన్న వెంకటప్ప హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆటో సంజప్ప పరారైనట్లు తెలిపారు. శనివారం నిందితులు ఆశప్ప సంజీవ్ వెంకటప్ప కిష్టప్ప శ్రీనులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. ఈ కేసు పై పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేపడుతామని ఎస్పీ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సిఐలు చంద్రశేఖర్, రామ్ లాల్, ఊట్కూరు ఇన్చార్జి ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




**నవాబ్ పేట మేజర్ న్యూస్..** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో బట్టి విక్రమార్కను శాలువాతో సన్మానించి పూలబొకే తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రత్యేక కృషి చేసి ఉపముఖ్యమంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన సంధర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి భాస్కర్ నాయక్ సీనియర్ నాయకులు కోట్ల రాజేష్ నీల్య నాయక్ సత్యం తదితరులు ఉన్నారు.

# ఓ పక్క పేదరికం..మరోపక్క వెంటాడుతున్న రోడ్డు ప్రమాదాలు



- బాల్య మిత్రుని వైద్యానికి అండగా నిలిచిన స్నేహితులు
- భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న వాకిటి రమేష్
- ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వేడుకోలు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, ఓ పక్క పేదరికం.. మరో పక్క వరుసగా వెంటాడుతున్న రోడ్డు ప్రమాదాలతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థతి చిన్నాభిన్నమయ్యింది. సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడు వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్లితే... పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వాకిటి రమేష్ వృత్తి రీత్యా డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గత మూడు సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలు,ఎడమ చేతి రెండు చోట్ల విరిగిపోయింది. అప్పట్లో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందాడు. 1996-97 విద్యా సంవత్సరంలో పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న బాల్య మిత్రులకు తన ఆర్థిక పరిస్థితి గురించి వివరించాడు. అప్పట్లో కొంత ఆర్థిక సాయం చేసి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులతో కలిసి తరలించి చికిత్స చేయించారు. కోలుకున్న అనంతరం కేవలం డ్రైవర్ వృత్తినే నమ్ముకుని మళ్లీ డ్రైవర్‌గా ప్రైవేటు ట్రావెల్స్‌లో పని చేస్తుండగా గత రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరోసారి కాలు విరిగిపోయింది.

దీంతో దిక్కుతోచని పరిస్థితిలో పెద్దమందడిలో ఇంటి దగ్గరే ఉండి ఎవరైనా సాయం చేస్తారా అని ఎదురుచూస్తున్నాడు. బాల్య మిత్రుడైన దొడగుంటపల్లి గ్రామానికి చెందిన వీరేష్‌కు తన పరిస్థితి గురించి మరోసారి వివరించగా తక్షణమే వీరేష్ 10వ తరగతి వాట్సాప్ గ్రూప్‌లో వాకిటి రమేష్ పరిస్థితి గురించి సమాచారం ఇస్తు సహాయం చేద్దామని పోస్టు పెట్టగా వెంటనే రెండు రోజులలో స్పందించిన బాల్య మిత్రులు రూ.26వేలు జమ చేసి శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో ఉన్న వాకిటి రమేష్ ఇంటికి వెళ్లిన బాల్య మిత్రులు శశికళ, సిరివాటి కురుమయ్య, ఫోటో స్టూడియో రమేష్‌లు నగదును అందజేశారు. ఈ డబ్బులతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకో నున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి వైద్యానికి సరిపడే ఎల్‌వోసిని ఇస్తానని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. తన ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదని ఓ పక్క అప్పులు, భూమి, ఇల్లు కూడా లేదని తనకు ఫోన్ పే నం. 8466941785 సహాయం చేసి ఆదుకోవాలని వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు.

## పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల : జూన్ 27 న పోలింగ్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర సహకార ఎన్నికల అధారిటీ పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్,ఎన్నికల అధికారి టైటస్ పాల్ ఒక ప్రకటన లో తెలిపారు. పాలమూరు సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ మేనేజింగ్ కమిటీ ఎన్నికల కు జూన్ 18,19,20 తేదీలలో బ్యాంక్ ఆవరణంలో నామినేషన్‌లు ఉదయం 10.30 గ.ల నుండి మధ్యాహ్నం 2గ.ల వరకు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. జూన్ 21న నామినేషన్‌ల పరిశీలన, జూన్ 22 నామినేషన్‌ల ఉపసంహరణ, జూన్ 27న పోలింగ్ ఉదయం 8గ నుండి సాయంత్రం 5.గ ల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మేనేజింగ్ కమిటీ(డైరెక్టర్) లో 12 సభ్యులకు గాను ఎస్.సి/ఎస్.టి.కి 1,మహిళలు 2,జనరల్ 9 కేటాయించినట్లు తెలిపారు. 9 జనరల్ స్థానాలలో షేర్ హోల్డర్‌లకు 3, డిపాజిటర్ లకు 2, బ్యాంకింగ్ రంగంలో అనుభవం ఉన్న వారికి 1,లీగల్, ఫైనాన్స్, వాణిజ్య, పరిశ్రమల రంగం లోఉన్న వారికి 3 డైరెక్టర్ లు గా కేటాయించినట్లు ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## పరిశ్రమలకు అనుమతులను నిర్దేశిత సమయంలో అందించాలి

**- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్**

**- పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం లో పరిశ్రమల అనుమతుల పై అధికారులతో సమీక్ష**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో టి.ఎస్.ఐ పాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం లోగా అందజెయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలలో ఉన్న పరిశ్రమ ప్రోత్సహక కమిటి ద్వారా జిల్లాలో టి.ఎస్.ఐ పాస్ చట్టం2014 ప్రకారం ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా జారీ చేయాల్సిన అనుమతు లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో టి.ప్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన ట్రాన్స్పోర్ట్ యూనిట్లకు పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్.సి.లకు ట్రాన్స్పోర్ట్ సెక్టార్‌లో 13 మందికి, ఎస్.టి.లకు 45 మందికి, పి.హెచ్.సి కేటగిరీ కి చెందిన ఇద్దరికీ పెట్టుబడి సబ్సిడీ మంజూరు చేశారు ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బాబు రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, భూగర్భ జలవనరుల శాఖ డి.డి.రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా కబడ్డి కోచ్ కొరకు దరఖాస్తు ఆహ్వానము



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశానుసారము స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఇండియా వారు నాగర్ కర్నూల్ జిల్లాలో ఖేలో ఇండియాలో భాగముగా కల్వకుర్తి మిని స్టేడియం నందు ఖేలో ఇండియా కబడ్డి సెంటర్ ను మంజూరు చేయడమైనదని, నాగర్ కర్నూల్ జిల్లాలో అసక్తి మరియు అర్హత కలిగిన కబడ్డి క్రీడాకారులు తేది. 20-06-2024 లోగా దరఖాస్తు చేసుకొనవలెనని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారుల వయస్సు 40 సంవత్సరముల లోపు యుండవలెనని మరియు అంతర్జాతీయ కాంపిటీషన్ / రికగనైజ్డ్ ఎన్.ఎస్.ఎఫ్ / అసోసియేషన్ లేదా సీనియర్ నేషనల్ / మెడల్ విన్నర్ ఖేలో ఇండియా గేమ్స్ లేదా మెడల్ విన్నర్ ఆల్ ఇండియా యూనివర్సిటి లేదా సీనియర్ నేషనల్ పాస్ట్ ఛాంపియన్ షిఫ్ / ఖేలో ఇండియా గేమ్స్ నందు పాల్గోని ఉండవలేనని దరఖాస్తుదారులు తమ దరఖాస్తుతో పాటు స్పోర్ట్స్ సర్టిఫికెట్లు జిరాక్స్ కాఫీలతో స్వయముగా జిల్లా యువజన మరియ క్రీడల అధికారి కార్యాలయము, రూమ్ నెం. జి1, ఐ.ఓ.సి బిల్డింగ్, కలెక్టరేట్ బిల్డింగ్, నాగర్ కర్నూల్ జిల్లా నందు అందజేయాలని తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టీచర్స్ కాలనీ 26వ వార్డుకు చెందిన యాటగిరి లక్ష్మయ్య మృతి చెందాడు. స్థానిక కౌన్సిలర్ జంపన్న యాదవ్, ఏర్పుల రాములు యాదవ్ లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, స్థానిక కౌన్సిలర్ జంపన్న యాదవ్ వెంట రూ.5వేలు ఆర్థిక సాయం పంపించారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, చిలుక రవి లు శనివారం యాటగిరి లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.5వేలు ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి, మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఫలించిన పిఈటిల 24 ఏళ్ల చిరకాల స్వప్నం

## - సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## - టీజీపెటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** వ్యాయామ విద్య ఉపాధ్యాయలకు ఉన్నతీకరణతో పిఈటీల 24 ఏళ్లచిరకాల స్వప్నం నెరవేరిందని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (టీజీపెటా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాయామ విద్య ఉపాధ్యాయుల చిరకాల కోరిక తీర్చినందుకు శనివారం అసంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసనకు కృతజ్ఞతలు తెలిపారు. పీఈటీల ఉన్నతీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డిని తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీజీపెటా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు అనంద్ కుమార్ కోశాధికారి మొగులాల్, మొయిన్, వినోద్ కుమార్, శ్రీనివాసులు, నాగరాజు, శంకర్, రాములు, రవి, పాల్గొన్నారు.

# అడవి జంతువులతో పోట్లాడి మరణించిన చిరుత పులి






**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈగలపెంట ఈరోజు ఉదయం సుమారు 7 గంటల 10 నిమిషాల ప్రాంతంలో ఒక చిరుత పులి రోడ్డుపైన చనిపోయినదని స్థానికులు అటవీశాఖ అధికారులకు తెలుపగా అటవీశాఖ అధికారులు శ్రీశైలం డ్యాం సమీపంలో ఉన్న రహదారి ప్రహరీ గోడ పక్కన చూడగా ఒక సుమారు 8 నెలల మగ చిరుత పులి చనిపోయి ఉన్నది. ఇట్టి చిరుత పులిని అటవీశాఖ అధికారులు ముందుగా ఏదైనా వాహనము ఢీకొన్నదని అనుమానించినారు కానీ ఇట్టి చిరుతపులిని పూర్తిగా పరిశీలించి చిరుత పులి శరీరం పైన మరియు మెడ భాగం పైన గోళ్ళ యొక్క ఆనవాళు గమనించినారు ఇట్టి చిరుత పులి వేరే ఇతర అడవి జంతువుతో పోరాడి చనిపోయినట్లు నిర్ధారించినారు, మరియు చిరుత పులి యొక్క గోర్లను మరియు దంతాలను పరిశీలించగా ఏ విధమైన నష్టము జరగలేదు, తదుపరి వెటర్నరీ డాక్టర్‌ను సంప్రదించి ఇట్టి చిరుత పులిని పోస్టుమార్టం జరిపించగా, వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం ఇట్టి చిరుత పులి ఇతర జంతువులతో పోరాడి గాయపడినట్లుగాను మరియు శరీరం పైన ఏ విధమైన వాహనాలు ఢీకొన్న ఆనవాళ్లు గాని లేవు కాబట్టి ఇట్టి చిరుత పులి వేరే ఇతర జంతువు వల్లనే సహజ మరణం పొందిందని తెలిపినారు, అటవీశాఖ అధికారులు ఇట్టి చిరుతపులి యొక్క కళేబరాన్ని దహనం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో సుశాంత్ ఐఎఫ్ఎస్, గురు ప్రసాద్ ఎఫ్ఆర్‌వో దోమల పెంట, డాక్టర్ అనిల్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మరియు దోమల పెంట రేంజ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అత్యాచారా నిందితుడికి జీవిత ఖైదు పడేటట్లు చేసిన అధికారులకు సన్మానం





**పాలమూరు మేజర్ న్యూస్ :** బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి జీవిత ఖైదు పడేటట్లు కృషి చేసిన అధికారులను మల్టీ జోన్-2వ ఐజి జి. సుధీర్ బాబు శనివారం సన్మానించారు. 2016 లో బోయపల్లి గ్రామం వద్ద జరిగిన "షెడ్యూల్డ్ కులాల బాలికపై లైంగిక వేధింపుల" కేసులో నిందితుడు గోదా మల్లేష్ డాక్టర్(రాఘవేంద్ర క్లినిక్) బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. జీవిత ఖైదు పడేటట్లు చేసిన అప్పుటి మహబూబ్ నగర్ డిఎస్పి పి.కృష్ణమూర్తి, ప్రస్తుతం మహబూబ్నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు, పీసీ ఎల్ అశోక్ రెడ్డి రూరల్ పిఎస్ మరియు సురేష్ లను అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల 7 వ జోన్ ఐపీఎస్ డిఐజి ఎల్ ఎస్ చౌహన్, అదనపు ఎస్పి రాములు, డిఎస్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయంలో నామకరణ మహోత్సవం : పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు




**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ బి అర్ ఏస్ పార్టీ సోషల్ మీడియా మాల వీరేష్ పద్మా కుమారుడు ఎం మహన్ష పుట్టినరోజు, నామకరణ మహో త్సవాన్ని కర్నూలు పట్టణంలోని షేరుడ్స్ సాయి ఎడ్యుకేషనల్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అనాధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ నామకరణ మహోత్సవానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చిన్నారుల మధ్య కూర్చొని విందు భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి అనాధ శరణాలయాల్లో తల్లిదండ్రులు లేని చిన్నారులకు భక్ష భోజనం, అన్నదానం చేయడం వారికి చేయూత నివ్వడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం చిన్నారులకు నోట్ బుక్స్ పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు, బి ఆర్ ఎస్ నాయకులు ఖాజా, జర్నలిస్టులు వి.రాజు, రామకృష్ణ, మునిస్వామి, మిత్రుడు రాజశేఖర్, వీరేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులు విద్యలో రాణించాలి

## - ఎంపీపీ కొమ్ము మధు




**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండలపరిధిలోని గడ్డంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు( యూనిఫామ్స్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలను అందిస్తున్నదని వాటిని వినియోగించుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అమ్మఆదర్శ కమిటీ చైర్మన్ మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్ము సునీత,పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్, వివో జగదీశ్వర్, కారోబార్‌నారాయణ, గ్రామస్తులు కృష్ణారావు,హనుమంత్ రెడ్డి, వెంకటస్వామి, చంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE FOR CHANGE OF NAME**

1.k SUBHASH( new name) s/o SHANKAR RAMLU RATHOD, previously called SUBHASH SHANKAR RATHOD (old name) R/o H.NO.2-33/1, Erradevla thanda,kannaipalle village of koilkonda mandal of mahabubnagar District, Telangana state-509371 do here by change my name from subhash Shankar rathod (old name) to my subscribing name K. SUBHASH (new name) with immediate effect.

# నిరుద్యోగ భృతి రూ.4వేలు వెంటనే అమలు చేయాలి

## - బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి





**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4వేలు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు, సునీల్ వాల్మీకి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకపోయినా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు కూడా ప్రారంభించలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని, 18 ఏళ్లు పైబడిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షలు వరకు వడ్డీ లేని రుణం ఇంకా అమలు చేయలేదని, ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేటు కంపెనీలో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ ఇంకా నిర్ధారించలేదని , ప్రతి జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న పీఈటీ, పీడీ పోస్టులు పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలలో ఎప్పుడు భర్తీ చేస్తారని వారు ప్రశ్నించారు. సెట్విన్ బస్‌ల విస్తరణతో ఎంత మంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు ఇచ్చారు, లేకుంటే వెంటనే అమలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో నిరుద్యోగ యువతకు ఎంతమందికి అవకాశం ఇచ్చారని, రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ. 1000 కోట్ల నిధిని ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధి హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో యువతకు 160083 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని, టీ ఎస్ ఐపాస్ విధానం ద్వారా అనుమతులు ఇచ్చిందని, తొమ్మిది యేండ్లలో 24000 పరిశ్రమలకు అనుమతులు జారీ చేశారని తెలిపారు. రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, టీఎస్ఐపాస్, ఐటి రంగాల్లో 24 లక్షల ఉద్యోగాల కల్పనా చేశారని, 15 లక్షలు, ఇతర రంగాల్లో ఉపాధి అవకాశాలు షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్స్ ద్వారా కల్పించడం జరిగిందన్నారు. అనంతరం బీఆర్ఎస్ వి కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఉద్యోగులను విస్మరించిందని, దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని రాష్ట్రాలకు భిన్నంగా ఊహ ప్రపంచంలో రేవంత్ సర్కార్ పాలన కొనసాగిస్తుందన్నారు. నిరుద్యోగ సమస్యలను విస్మరించి కుంభకోణాల మీద దృష్టి పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మీరు ఏ విధంగా అయితే నిరుద్యోగుల సమస్యల పైన అబద్ధపు మాటలు చెప్పి ఓట్లను డబ్బాలో వేసుకున్నారో, నిరుద్యోగుల సమస్యలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, యూత్ అధ్యక్షులు గిరి, బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ హేమంత్, నాయకులు నందిమల్ల సుబ్బు, అడ్వకేట్ రాజు సాగర్, ఎండి అలీమ్, నాగరాజు, భాష పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే జైలు శిక్ష తప్పదు

## - జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం






**పాలమూరు మేజర్‌న్యూస్:** వృద్ధ తల్లితండ్రులను వేధింపులకు గురిచేసినా, దుర్భాషలాడినా, పట్టించుకోక పోయినా ఆరు నెలల జైలు శిక్ష లేదా 10 వేల రూపాయల జరిమానా, లేదంటే రెండూ విధించేలా 2007లో సవరించిన చట్టంలో రూపొందించారని జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం హెచ్చరించారు. శనివారం ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణా దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా నుండి ఎల్లమ్మగుడి వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.చట్ట ప్రకారం వృద్ధులు తమ జీవనం కోసం పోషణ ఖర్చును అడిగే హక్కు ఉంటుందని,వారి పోషణ భారం పిల్లలు తమ బాధ్యత గా భావించి, భరించాల్సిందే అన్నారు. వృద్ధులు, తల్లితండ్రుల సమస్యల పరిష్కారానికి ఆర్డీఓ అధ్యక్షతన ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసినట్లు, ఈ ట్రైబ్యునల్ 60 నుండి 90 రోజుల్లో వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు.పిల్లలు తమ తల్లితండ్రుల పోషణను తమ భాధ్యతగా స్వీకరించి ఏ లోటు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, బాలకృష్ణ, సురేష్ బాబు, రాజసింహుడు, జి.నాగభూషణం, దున్నడ రాములు,బుచ్చన్న,భగవంతు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలల దోపిడి అరికట్టండి





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ స్కూల్ డ్రస్సు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. హరీష్ వీరేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫార్మ్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీచేసిన ప్రైవేట్ యాజమాన్యాలు పట్టించుకోకుండా ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువగా వసూలు చేస్తూ విచ్చలవిడిగా అమ్ముతున్నారు మండల కేంద్రంలోని అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోకుండా విద్యాధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు పాఠశాలలో నర్సరీ నుండే వేలకు వేలు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు విద్యా అంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజ్, పుస్తకాలు, యూనిఫాం పేర మరో రకంగా దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజులు దోపిడిని అరికట్టి,అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని వినతి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం దర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ నరేష్‌కు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిల తైల అభిషేక పూజలు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో జేష్ఠమా సం నవమి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధా నఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ జేష్ఠ మాసంలో శనేశ్వర స్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేషపుణ్య ఫలితం అన్నారు.భక్తుల శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగానిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయకమిటీ సభ్యులు, వీరశేకర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, జయంత్,సిబ్బందిగోపాల్‌రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

### - లంబడి ఐక్యవేదిక యూత్ ఇంచార్జ్ వినోద్ నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలని లంబడి ఐక్యవేదిక యూత్ ఇంచార్జ్ వినోద్ నాయక్ శనివారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఐదు నెలల నుండి పాడి రైతులకు బిల్లులు రావడంలేదని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా లీటర్ కు నాలుగు రూపాయలు పాడి రైతులకు ఇస్తామని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇవ్వడం జరిగిందని, మాట నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు, ప్రభుత్వ వెంటనే స్పందించి పాడి రైతులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లేనియెడల రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఈనెల19న నాగవరం బాల్ రాంకు చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఈనెల 19 న బుధవారం సాయంత్రం 5 గంటలకు తెలంగాణ సారస్వత పరిషత్ తిలక్ రోడ్ ఆబిడ్స్ హైదరాబాద్‌లో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫల్య పురస్కారం 2024ను వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత నాగవరం బాల్ రాం కు ఇవ్వనున్నట్లు సిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత సి.భాస్కర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రచించిన "మనకల నిజం" పుస్తకావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రొ? ఘంటా చక్రపాణి ఒబేదుల్లా కొత్వాల్ గౌరవ అతిథులుగా జుర్రు చెన్నయ్య డి కిషన్‌రావులు ప్రసంగిస్తారని, కవులు కళాకారులు మిత్రులు సాహితీ బంధువులు హాజరైవిజయవంతం చేయాలని కోరారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థిని

### - జిహెచ్ఎం భగవాన్ రెడ్డి



**చారకొండ మేజర్ న్యూస్ :** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఏలే అభినవీశ్వరి ఇప్పటికైనాట్లు జిహెచ్ఎం భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థినికి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12, వేలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. స్కాలర్షిప్‌కు ఎంపికైన అభ్యర్థునికి జిహెచ్ ఎం భగవాన్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, కమలాకర్, అంజయ్య ,నవీన్, గౌరమ్మ, గీత ,రజిత ,రాజేందర్ రెడ్డి, సుందర్, పిఈటి అంజయ్య ఉన్నారు

## సరుకుల సరఫరాకు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను అవసరమైన కిరాణం వస్తువులు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చికెన్ సరఫరా చేయుటకు ఐడిఓసిలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. సరుకులు సరఫరా చేసేందుకు నిర్దేశిత లైసెన్స్ పొంది, మూడు సంవత్సరాల సరఫరా అనుభవం కలిగిన వారై ఉండాలన్నారు. దరఖాస్తులను సీల్డ్ వేసిన అనంతరం ఈ నెల 18 నుంచి 25 లోగా అందజేయాలన్నారు. ఈనెల 26న దరఖాస్తులను ఓపెన్ చేస్తామని, మరిన్ని వివరాలకు 7013032567 నెంబర్ లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తంగిడిగి ,కున్సి ఉన్నత పాఠశాలతో పాటు ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖాన్ దోడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్, ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శివరాజ్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేకున్న అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివిస్తూ పేద ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అంధించడంతో పాటు పౌష్టికాహారం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బడుల బలోపేతానికి ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా వసతులు కల్పిస్తున్నారు. కావున ప్రజలు గ్రాహించి తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వ బడుల్లో పిల్లలను, బడి బయట ఉన్న పిల్లలను చేర్పించి మంచి భవిష్యత్తును అందించాలని వారు కోరారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్ని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సరస్వతి,మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, అశోక్, పంచాయతీ కార్యదర్శి శివరాజ్, మల్లిఖార్జున, ఆనంద్, వెంకటేష్, దత్తు మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు జోరందుకుంది

### - రైతులకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహాలు, సబ్సిడీ ఇస్తుంది
### - హార్టికల్చర్ జిల్లా అధికారి వివిఎస్ సాయిబాబా







**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు జోరందుకుంది జిల్లాలో ఇప్పటికే దాదాపు 5907.11 ఎకరాల్లో 1473 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేశారు. ఈ ఏడాది 2024-25 మరో 1.000 ఎకరాల్లో రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేస్తోంది. ఇందులో బిందు సేద్య వ్యవస్థల ఏర్పాటుకు రాయితీలు, పెట్టుబడి సహాయం మరియు ఎరువులు మరియు అంతర పంటలకు రాయితీలు ఉన్నాయని నారాయణ పేట జిల్లాలో వచ్చే నాలుగేళ్లలో 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతోంది ఆయిల్ పామ్ మొక్కల పెంపకానికి నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీలో పెంచిన మొక్కలను ఆయిల్ పామ్ రైతులకు సరఫరా చేస్తారు. గత ఏడాది ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులు వచ్చే మూడేళ్ల గడువు సమీపిస్తుండటంతో జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టేందుకు నర్వ మండలం, కుమ్మరి లింగం పల్లి గ్రామంలో 50 ఎకరాల భూసేకరణ ప్రారంభించినట్లు హార్టికల్చర్ జిల్లా అధికారి వివిఎస్ సాయిబాబా తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై అధికారులు దృష్టి సారించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే ఎటువంటి లాభాలు ఉంటాయి. ప్రభుత్వం ఎలా ప్రోత్సహిస్తుంది అనే విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామ్మనారు. ఆయిల్ పామ్ చేసే రైతులకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహాలు, సబ్సిడీ ఇస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90శాతం సబ్సిడీతో పాటు.. వాటర్ డ్రిఫ్ట్ పూర్తిగా ఉచితం. బీసీలకు 90 శాతం మొక్కలు, 80శాతం వాటర్ డ్రిఫ్ట్ సబ్సిడీతో ఇస్తున్నారు. ఒక్క ఎకరం లో 57 మొక్కలు నటుకోవచ్చని ఒక్కో మొక్కకి 20 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఒక మొక్కకి సుమారు 200 రూపాయల వరకు ఖర్చు అవుతుండగా.. అందులో బీసీ రైతు 20 శాతం డిపాజిట్ చేస్తే సరిపోతుంది. వాటర్ డ్రిప్ కూడా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సబ్సిడీ కింద ఇస్తుంది. బీసీలకు 80 శాతం సబ్సిడీ ఇస్తుంది. భారీ సబ్సిడీలతో పాటు ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు రూ. 2100, అంతర పంటకు రూ.2100 అంటే మొత్తం రూ.4200 రూపాయలను ఇస్తుందని అధికారి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విధానం విషయానికి వస్తే.. ఆయిల్ పామ్ దీర్ఘకాలపు పంట కనుక పంట వేసిన మొదటి మూడు సంవత్సరాలలో ఫలసాయం ఉండదు. కాని నారాయణ పెట్ జిల్లా లో అయిల్ ఫామ్ అనువైన వాతావరణం ఉంది కాబట్టి అన్ని ప్రాంతమకంటే ఆరు నెలలకు ముందే పంట వస్థిందిని అన్నారు.మొక్కలను త్రిభుజాకారపు పద్ధతిలో 9 మీటర్ల దూరంతో నాటాలి. నీటి వసతి సమృద్ధిగా ఉన్న ఆయిల్ పామ్ తోటలలోని ఖాళీ స్థలంలో మొదటి మూడేళ్ళ వరకు, ఆ తర్వాత ఎనిమిదేళ్ళ పైబడిన తోటలలో కూడా అంతర పంటలు వేసుకోవచ్చని ఆయిల్ పామ్ వరసల మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకుంటూ రైతు అధిక లాభాలు పొందే అవకాశాలు ఉంటాయి. ఈ ఖాళీ స్థలంలో కూరగాయ పంటలు, పూల వ్నెక్కలు, మొక్కజొన్న మిరప, ప్రత్తి, పొట్టి అరటి, పొగాకు, పశుగ్రాసాలు లాంటి పంటలను అంతర పంటలుగా పండించుకోవచ్చు అని రైతులు ఏదైనా సందేహాల కోసం ఆయమండల హార్టికల్చర్ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు

## ఐఎన్‌టియుసి తాలుక స్థాయి ఫెడరేషన్ సమీక్ష సమావేశం

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ






**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం తాలూకా ఐఎన్టీయూసీ ఫెడరేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా (ఐఎన్‌టియుసి) ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురాహరి బుద్ధారంను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు కాంటాక్ట్ బేసిక్ వర్క్ చేస్తున్న కార్మికులకు వారి ఇబ్బందుల, జీతాల గురించి మరియు వారి ఆరోగ్య పరిస్థితి గురించి వారి పిల్లల చదువుల విషయాల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలోఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం మరియురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బంగారి పర్వతాలు, మాజీ అధ్యక్షులు సాయి బాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేరావత్ లక్ష్మణ్, అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షులు మహబూబ్‌అలీ ,ఇతర మండలాల అధ్యక్షులు ,%ఱ% ఐఎన్‌టియుసి ఫెడరేషన్ కార్మికులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు చేసిన సేవలేహాజరయ్యార పోతాయి - ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తమ పదవీ కాలంలో చేసిన సేవలే గుర్తుండి పోతాయని.. గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి బండ్ల జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవీ వివరణ సర్వ సాధారణమని, శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నా అని తెలిపారు. నర్సింగ్ కాలేజ్ లో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ నూతన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా సొసైటీ ద్వారా చిన్న వ్యాపారులకు

# వడ్డీలేని రుణాలు అందజేయడం జరుగుతుంది

## - అధ్యక్షుడు ఉస్మాన్ ఒబైదుల్లా ముజాహిద్ సిద్ధిఖీ










**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** సమాజాభివృద్ధిలో పరస్పర సహకారం చాలా ముఖ్యం మని సేవా సొసైటీ ద్వారా చిన్న వ్యాపారులకు వడ్డీలేని రుణాలు అందజేయడం వల్ల సంఘం అభివృద్ధి చెందుతుందని సేవా సొసైటీకి పూర్తి మద్దతు ఇచ్చేలా ప్రజలను ప్రోత్సహించాలి. ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, నారాయణపేట బ్రాంచి శివ పరస్పరం ఎడిట్ చేసి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన బహిరంగ సభలో నారాయణపేట శాసనసభ సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , సాహిబా ప్రసంగిస్తూ ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సేవా సొసైటీ వార్షిక సమావేశానికి సేవా సొసైటీ నారాయణపేట శాఖ అధ్యక్షుడు ఉస్మాన్ ఒబైదుల్లా ముజాహిద్ సిద్ధిఖీ అధ్యక్షత వహించగా, ఈ సందర్భంగా జిల్లా ప్రజాసంబంధాల అధికారి మహమ్మద్ అబ్దుల్ రషీద్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ పర్వేజ్ సాహిబ్, ఫెసిలిటేషన్ మంక్రా ఫైనాన్స్‌కు చెందిన ఆపరేషనల్ మేనేజర్, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట శాసనసభ సభ్యురాలు డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి సేవా సొసైటీ నారాయణపేట శాఖలో ఐదేళ్లపాటు విజయవంతంగా సేవలందించినందుకు అభినందనలు తెలిపారు. సేవా సొసైటీ నారాయణ్ పీట్ అధ్యక్షుడు ఉస్మాన్ అబ్దుల్లా ముజాహిద్ సిద్ధిఖీ మాట్లాడుతూ అల్లా వడ్డీని హరామ్‌గా, వ్యాపారాన్ని హలాల్‌గా ప్రకటించాడని అన్నారు. అతను వడ్డీ వ్యాపారులను, రుణగ్రహీతలను, హామీదారులను, రచయితలను కూడా శపించాడు అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్‌లోని ఫెసిలిటేషన్ మైక్రోఫైనాన్స్ ఆపరేషనల్ మేనేజర్ ముహమ్మద్ పర్వేజ్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాలలో ఫెసిలిటేషన్ మైక్రోఫైనాన్స్‌కు మొత్తం 43 శాఖలు ఉండగా, 95,000 మందికి పైగా సభ్యులున్నారు. సేవా సొసైటీ నారాయణపేట బ్రాంచ్ ఐదేళ్ల వర్కింగ్ రిపోర్టును శ్రీ అర్షద్ ఫైసల్ సమర్పించారు. ముత్తాహిదా జిల్లా మహబూబ్ నగర్ ఫెసిలిటేషన్ మైక్రోఫైనాన్స్ సొసైటీ అధ్యక్షుడు షేక్ షుజాత్ అలీ, అబ్దుల్ ఖయ్యూమ్ ప్రెసిడెంట్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ మెహబూబ్ నగర్, శ్రీ అహ్మద్ ఖాన్ యూసుఫ్జాయ్ బి. సమావేశ నిర్వహణ బాధ్యతలను సూఫీ ముహమ్మద్ జహీరుద్దీన్ బి టుమ్ సి సభ్యుడు నిర్వహిస్తుండగా సి సభ్యుడు ఇతరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ముహమ్మద్ అన్వర్ పాషా బీఎంసీ సభ్యుడు, హుస్సేన్ పాషా  సమీ నాసిర్, వదువుద్దీన్, అమీరుద్దీన్ అడ్వకేట్ మహమ్మద్ సలీమ్ వార్డు కౌన్సిలర్, బండి వేణు గోపాల్, అబ్దుల్ ఖాదర్ సాహిబ్, మహ్మద్ కాజీమ్ సాహిబ్ మహమూద్ ఖురేషి, ఎజాజ్ హుస్సేన్ సాహిబ్ సతీష్ గౌడ్ అడ్వకేట్ మొయినుద్దీన్ పొర్ల పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

---

# మక్తల్ పట్టణ వాసికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ ప్రధానోత్సవం



**మక్తల్ మేజర్‌న్యూస్:** ప్రతివ్యక్తిలోని దైవత్మాన్ని మేలు కోలుపుటకు, పుట్టపర్తి సాయిబాబా చూపిన మార్గంలో పయనిస్తూ, ఆధ్యాత్మిక తత్వమును భోధిస్తూ, ప్రతి మనిషిలోను చైతన్యం కల్గిస్తు, ఏన్నోన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు,ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ సమసమాజ నిర్మాణంలో తనవంతు పాత్ర పోషిస్తున్న నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త డా. లక్ష్మీనారాయణ సాయిరాం సేవలకు గుర్తుగా ప్రఖ్యాత  ఉత్తర భారతదేశ స్వచ్ఛంద సంస్థ మై ఇండియా – మై ప్రైడ్ వారు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును మరియు ప్రశంస పత్రాన్నిఅందించారు,సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సి.లక్ష్మి నారాయణ  సాయిరాం మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులతో నా శాయాశక్తుల ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నానని, ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించానని, ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రతిభగల ఎందరో విద్యార్థులకు పై చదువులకు కావలసిన చేయూతను అందించానని, ప్రతి వేసవిలో భగవాన్ సత్యసాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, సేవా కార్యక్రమాలు చేశానని ఇలాంటి కార్యక్రమాలన్నీ నాకు ఎంతో శక్తిని, ఉత్సాహాన్ని, ఆనందాన్ని, కలిగిస్తాయని భగవాన్ సత్యసాయి ఆశీస్సులు ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మక్తల్ పట్టణం నుండి అవార్డు అందుకున్న డాక్టర్ స. లక్ష్మీనారాయణ ని బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు  అభినందించారు.

# గ్రామాభివృద్దే.. దేశాభివృద్ధి..

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ, మేజర్ న్యూస్ :** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్. కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతే పల్లి గ్రామ హనుమాన్ దేవాలయాన్ని. పోచమ్మ తండా లోని హనుమాన్ దేవాలయాలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి సందర్శించి పర్యటించారు. ఈ సందర్భంగా పోతేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. దేవాలయ నిర్మాణం పూర్తి దశలో ఉందని దేవాలయ నిర్మాణానికి కావలసిన వనరులు సమకూర్చాలని ఈ సందర్భంగా సుంకిరెడ్డిని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా స్పందించిన రాఘవేందర్ రెడ్డి దేవాలయ నిర్మాణానికి కావాల్సిన వనరుల సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోచమ్మ గడ్డ తండా ఆంజనేయ స్వామి దేవాలయంలో గిరిజనుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన రాఘవేందర్ రెడ్డిని పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి గ్రామస్తులు తనేష్ యాదవ్ .వెంకటయ్య. యాదగిరి. శేఖర్. వెంకటేష్. అల్లాజి. సుదీర్. ఫౌండేషన్ నాయకులు రమేష్ నాయక్. మల్లయ్య. శివ. రఘు నాయక్. అల్లాజి  తదితరులు పాల్గొన్నారు

# డాలర్ బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబు

## – ఔటర్ వేర్, ఇన్నర్ వేర్‌లో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటి – 2027 నాటికి దక్షిణదిలో యాభై బ్రాండ్ అవుట్‌లెట్ లే లక్ష్యం – 2024 – 25లో యాభై శాతం అమ్మకాలు కూడా..



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్‌లో ఔటర్ వేర్, ఇన్నర్ వేర్ వ్యాపారంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ 'డాలర్' దక్షిణాది మార్కెట్ కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబును నియమించుకుంది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను1972లో భవానీ టెక్స్‌టైల్స్ పేరుతో దిన్ దయాల్ గుప్తా ప్రారంభించారు. భారత్‌లో ఈ బ్రాండె 15 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ ఏడాది గ్రూప్ 11 నుంచి 12 శాతం వృాఎద్ధిని లక్ష్యంగా చేసుకుంది. సౌత్ ఇండియా స్ట్రాటజీలో భాగంగా డాలర్ ఇండస్ట్రీస్ ప్రస్తుత సంవత్సరంతో పోలిస్తే దక్షిణాది మార్కెట్ నుంచి దాదావు 50 శాతం అమ్మకాల వృాఎద్ధిని లక్ష్యంగా చేసుకుంది.

ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ దక్షిణాది మార్కెట్ల నుంచి మా ఉత్పత్తులకు మంచి స్పందన వస్తుందన్నారు. డాలర్ ఎప్పుడు సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తుందని తెలిపారు. ఈ మార్కెట్లలో మా అమ్మకాల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మా దేశీయ విక్రయాలు ఇటీవల ఈ మార్కెట్ల నుంచి పెరిగాయన్నారు. దాదావు 8 శాతం వద్ద ఉన్నాయన్నారు. మహేష్ బాబు దక్షిణాది మార్కెట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంతో.. మా బ్రాండ్ ప్రాముఖ్యతను, అమ్మకాలను మరింత పెంచడానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందన్నారు. దక్షిణాది మార్కెట్ నుంచి మా దేశీయ ఆదాయంలో 20 శాతం సంపాదించాలన్నది లక్ష్యమన్నారు.

కోల్‌కతా, లూథియానా, తిరుపూర్, న్యూఢిల్లీలో డాలర్ ఇండస్ట్రీస్ తయారీ యూనిట్లు కలవన్నారు. ఎఫ్వై26 నాటికి 2000 కోట్ల రూపాయల ఆదాయాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ ఆదాయం సాధించడానికి తిరుపూర్ లోని స్పిన్నింగ్ యూనిట్ సామర్థ్యాన్ని 22000 స్పిండిల్స్ నుంచి 42000 స్పిండిల్స్ కు పెంచడానికి 2021 సంవత్సరంలో కంపెనీ ఇప్పటికే ఒక కాపెక్స్ ను ప్రకటించిందన్నారు. అతి త్వరలో అదనవు ఉత్పత్తి సామర్థ్యం ప్రారంభమవుతుందని తెలిపారు.

తిరుపూర్ అల్లిన వస్తువుల పరిశ్రమకు కేంద్రంగా ఉందన్నారు. ఉత్పత్తుల విక్రయం, పంపిణీ పరంగా కంపెనీకి దక్షిణాది మార్కెట్‌లో మాతో చాలా మంది డీలర్‌లు ఉన్నారన్నారు. దక్షిణాది మార్కెట్‌లో మా అమ్మకాలను పెంపొందించడం కోసం ఇటీవల మా ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ లక్ష్యాన్ని ప్రారంభించామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ 2019లో కర్ణాటకలో ప్రారంభించబడిందని పేర్కొన్నారు. ఇక్కడ స్పందన ఎంతగానో ఆకట్టుకుందన్నారు. అదే మోడల్‌ను పాన్ ఇండియా స్థాయిలో దశలవారీగా అమలు చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ డాలర్ ఇండస్ట్రీస్ మా పోర్ట్‌ఫోలియోలో డిమాండ్‌ను ఎదుర్కొంటోందని తెలిపారు. ఈ సానుకూల ధోరణి భవిష్యత్తులో మనం కోరుకున్న టాప్‌లైన్,బాటమ్–లైన్ వృాఎద్ధిని సాధించడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. రాబోయే మూడేళ్లలో దక్షిణాది మార్కెట్‌లో 50 ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్‌లను ప్రారంభించనున్నామని పేర్కొన్నారు.

అనేక రకాల డాలర్ ఉత్పత్తులు ఆరు కేటగిరీలో విస్తరించి ఉన్నాయన్నారు. అవి మెన్, ఉమెన్, జూనియర్, ఆల్వేస్, థర్మల్స్,ప్రొటెక్ట్ అన్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ డాలర్ మెన్ కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారన్నారు. డాలర్తో ఆయన అనుబంధం 14 ఏళ్లు కు పైగా ఉందన్నారు. నటి యామీ గౌతమ్ డాలర్ ఉమెన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారన్నారు. నటుడు సైఫ్ అలీ ఖాన్ డాలర్ ఆల్వేస్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని తెలిపారు.

అభివృాఎద్ధి చెందుతున్న స్పెసిఫికేషన్‌లు, డిమాండ్ లకు అనుగుణంగా కొత్త డిజైన్‌లు, నాణ్యమైన ఉత్పత్తులను పరిచయం చేయడం ద్వారా డాలర్ వృాఎద్ధి స్థిరంగా ఉంటుందన్నారు. కంపెనీ వృాఎద్ధిలో బ్రాండ్ లాయల్టీ కూడా ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. డాలర్ పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తి మార్గాలను విశ్వసిస్తుందని తెలిపారు. సున్నా–ఉత్సర్గ సాంకేతికతను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కంపెనీ గ్రీన్ మిషన్లో భాగంగా ప్రస్తుతం ఉన్న 6 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఇప్పటికే వాడుకలో ఉండగా మరో 2మెగావాట్ల యూనిట్ కూడా వ్యవస్థాపించబడి, ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది, దీని ద్వారా 8 మెగావాట్లకు పెంచుతున్నామని తెలిపారు.

డాలర్ ఇండస్ట్రీస్ గురించి

భారతదేశంలో టాప్ హోజరీ, గార్మెంట్ తయారీ దిగ్గజాలలో అగ్రస్థానంలో ఉంది. ప్రాథమిక దుస్తులు నుంచి బయటి దుస్తులు వరకు అల్లిన వస్త్రాల మొత్తం శ్రేణిని కవర్ చేస్తుంది. దీని విజయం వెనుక వ్యాపార పరివర్తన, అంకితభావం, ధైర్యం ఉన్నాయి. గ్లోబలైజ్డ్ ప్రపంచం డిమాండ్ అవసరాలపై, కస్టమర్ సంతృాఎప్తిపై ఎల్లప్పుడూ దృాఎష్టి ఉంటుంది. అధునాతన నాణ్యత ఉత్పత్తుల ద్వారా,డాలర్ ఖర్చు, నాణ్యత, ఉత్పాదకతలో ప్రపంచ శ్రేష్ఠతను సాధించడంపై దృాఎష్టి సారించింది. డాలర్ ప్రవేశపెట్టిన స్టైల్స్ ఎల్లప్పుడూ తాజా ఫ్యాషన్‌కు అనుగుణంగా ఉంటాయి.

అత్యుత్తమ నాణ్యతతో డాలర్ వినియోగదారుల మద్దతు కూడగట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది సంతృాఎప్తి చెందిన వినియోగదారులు కలరు. కంపెనీ పాన్–ఇండియా ఉనికిని కలిగి ఉంది. యూఏఈ, ఒమన్, జోర్డాన్, ఖతార్, కువైట్, బహ్రెయిన్,యెమెన్, ఇరాక్, నేపాల్, సూడాన్ వంటి దేశాల్లో కలదు. గత కొన్ని సంవత్సరాలుగా విదేశాలలో తన మార్కెట్‌ను విస్తరించింది. కంపెనీ కొన్ని సంవత్సరాల క్రితం ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో కూడా జాబితా చేయబడింది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వ్యవస్థీకృాఎత విభాగంలో మొత్తం మార్కెట్ వాటాలో 15 శాతం కలిగి ఉంది. పూర్తి తయారీ యూనిట్‌ను కలిగి ఉన్న మొదటి భారతీయ ఇన్నర్ వేర్ కంపెనీ ఇది.

## న్యూరోపతి నొప్పి మనిషి జీవనశైలిపై ప్రభావం

హైదరాబాద్, మేజర్అ న్యూస్: అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ న్యూరోపతిక్ నొప్పి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూవుతుందని అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. ఈ సమస్య శరీరం–మెదడు మధ్య సందేశాలను తీసుకెళ్లే నరాలలో సమస్యగా ప్రారంభమవుతుందన్నారు. ఈ నొప్పి కేంద్ర నాడీ వ్యవస్థ లోపాలు, మధుమేహం ఇతర పరిస్థితుల కారణంగా ఏర్పడుతుందన్నారు. వెన్నుముక, మెదడు భాగాలకు అనుసంధానమైన ప్రాంతంలో ఈ నొప్పి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుందని, పొడిచనట్లుగా, కాలినట్లుగా, కాల్చినట్లుగా ఉంటుందని అన్నారు. కొన్ని సార్లు కరెంటు షాక్ కొట్టినట్లు, సూదులతో గుచ్చినట్లు ఉంటుందన్నారు. ఈ నొప్పితో బాధపడేవారిని ముట్టుకున్నా చాలా ఇబ్బందికి గురవుతుంటారన్నారు. దీనినే వైద్యశాస్త్ర పరంగా అలోడినియా అంటారన్నారు. అలడోనియా, హైపరాల్జీసియా అని రెండు రకాలుగా ఇది ఉంటుందని, అలోడినియా సమస్య ఉన్నవారిలో చిన్నపాటి స్పర్శకు ఇబ్బందికి గురవుతారని, జుత్తు దువ్వినా నొప్పిని కలిగి ఉంటారన్నారు. హైపరాల్జిసియాలో అంతర్గతంగా ఉన్న నొప్పిని పెంచుతుందని, చిన్న గాయాలైన తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తిమ్మిరి, జలదరింపు, బలహీనత లక్షణాలు ఉంటాయన్నారు. మద్యపానం, మధుమేహం, కేంద్ర నాడీ వ్యవస్థలో తలెత్తే రుగ్మతలు ఇందుకు కారణమని దీనికితోడు కీమోథెరపీ మందులు, గాయం, శస్త్రచికిత్స, కణితుల సైతం నరాల నొప్పికి కారణమవుతాయన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవడంతోపాటు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. ఖచ్చితమైన చికిత్స కోసం వైద్యుడి సలహా ఎంతో మేలని అన్నారు.

## ముజీబ్ హుస్సేనీకి శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ :తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ ముజీబ్ హుస్సేనీ ని టీయూడబ్ల్యూజే సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం బి కృాఎష్ణ యాదవ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కొండల్ రెడ్డి, గవర్నమెంట్ ఐటిఐ సనత్ నగర్ ప్రిన్సిపల్ బుసి రెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్నగర్ ఐటిఐ ప్రిన్సిపల్ వేమారెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఫోరం ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లంబు సుధాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చాంద్ పాషాలు

# అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ షేక్ పేట కన్వీనర్‌గా వంశీ కృష్ణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ షేక్ పేట కన్వీనర్ గా వంశీ కృాఎష్ణ ని నియమిస్తూ సొసైటీ హైదరాబాద్ జిల్లా నగర అధ్యక్షులు ఏ.నవీన్ నియామక పత్రం అందించారు. జుబ్లీహిల్స్ లో ఏర్పారు చేసిన కార్యక్రమం లో షేక్ పేట కన్వీనర్ గా వంశీ కృాఎష్ణ ని నియమించినట్టు పేర్కొన్నారు. వంశీ కృాఎష్ణ షేక్ పేట లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అభినందనలు అందుకున్నారని, అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆద్వర్యం లో కూడా సేవ కార్యక్రమాలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమం లో ప్రతినిధులు జివిస్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్, యూత్ వింగ్ ఇంచార్జ్ విశాల్, సనత్ నగర్ కన్వీనర్ రాజు, జుబ్లీహిల్స్ వైస్ ప్రెసిడెంట్ కెవిఎస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్ దర్వాజా మహంకాళి దేవస్థానంలో నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపించండి

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఫోర్ మెన్ చైర్ పర్సన్స్ వినతి



చార్మినార్, మేజర్ న్యూస్:పాతబస్తీ లాల్ దర్వాజా మహంకాళి ఆలయంలో జరుగుతున్న ఆలయ ఆదాయ వ్యయాలలో గోల్మాల్ లెక్కలపై సమగ్ర విచారణ జరిపించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆ ఆలయ ఫోర్ మెన్ కమిటీ చైర్పర్సన్ శివ కుమార్ యాదవ్, బద్రీనాథ్ గౌడ్, పి సురేందర్ ముదిరాజ్, పోసాని సదానంద్, పని ప్రభు సుధాకర్ శ్రీకాంత్ గౌడ్ బద్రీనాథ్ తదితరులు కోరారు ఈ మేరకు డిప్యూటీ సీఎంకు వారు వినతి పత్రం అందజేశారు. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో జరుగుతున్న పరిణామాలను వివరించి ఆలయ ఆదాయం కేవలం 2 లక్షలు మాత్రమే అని అఫిడవిట్ సమర్పించిన వివరాలపై సమగ్ర విచారణ జరిపి ప్రత్యేక అధికారి హయాంలో బోనాల జాతరను జరిపించాల్సిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విక్రమార్కకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 33వసంతంలోకి మయూరి ఆర్ట్స్...



ముసీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో 177 బాలలచే 77నిమిషాల్లో 17గ్రూప్స్ 7కేటగిరీల్లో చేసిన సంప్రదాయ నృత్యాలు రవీంద్రభారతిలో సందడి చేసాయి. రాధా , సాయిప్రియ,దత్తు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. సంస్థ 32యేళ్ళుపూర్తిచేసుకుని 33లోకి అడుగిడిందని రాధా పేర్కొన్నారు. బాలలతో పాటు గురువులు కూడా నృత్యం చేసి కనువిందు చేసారు. నటరాజు–నీతూ,బింగినరేందర్ గౌడ్, పండిట్ అంజిబాబు, గంగాధర్, విజయ్‌లు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ప్లాటినమ్ బుక్ ఆఫ్‌రికార్డ్సు(70నిమిషాల్లో టార్గెట్‌పూర్తి), ఇండియన్‌నేషనల్ ఐకాన్ అవార్డ్సు ప్రదానం చేసారు.బాలలు, గురువులకు ప్లాటినమ్ రికార్డును ప్రదానం చేసారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
16 జూన్ 2024

## నేడే వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

### - హాజరు కానున్న మంత్రి జూపల్లి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పెద్ద మందడి రోడ్‌లో గల కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి లు హాజరవుతున్నట్లు జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ, కోశాధికారి పల్లేర్ల జగన్ లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని రైస్ మిల్లుల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆల్‌స్టైల్స్ మార్షల్‌ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీల ఎన్నిక



**నాగర్ కర్నూల్ , మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన అన్ని స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ల సమావేశంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా తెప్ప శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎం.డి.వాజిద్ అలీ, కె.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఏ.రవి కుమార్, సహాయ కార్యదర్శులుగా బి.చంద్ర శేఖర్, బి.శేఖర్, కోశాధికారిగా వి.రాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా సి.బాలకుమార్, ఎం.శ్రీనివాసులు, ఎం.డి.జహంగీర్, ఆర్గనేజింగ్ సెక్రెటరీగా మొహమ్మద్ దర్వేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్, కరాటే మాస్టర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మార్షల్ ఆర్ట్స్ నే వృత్తిగా ఎంచుకుని జీవిస్తున్న మాస్టార్లకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాల కల్పన కోసం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని నాలుగు డివిజన్ల నుంచి కరాటే మాస్టర్లు హాజరయ్యారు.

## అర్హులైన పేదలకు ఇళ్లను ఇప్పించేందుకు కృషి చేస్తాం

### - పట్టణ బీజేపీ అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్లను ఇప్పించేందుకు కృషి చేస్తామని పట్టణ బీజేపీ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాని అయిన సందర్భంగా బీజేపీ ఉపాధ్యక్షుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో 22వ వార్డు భగత్ సింగ్ నగర్ లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకం వెళ్ళిందని రాని వారి ఇండ్లకు ఖచ్చితంగా రాబోయే కాలంలో నరేంద్ర మోడీ పథకాలు తెలియజేసి అందజేస్తామని ఆయన అన్నారు. ముఖ్యంగా వార్డులలో వీధి కుక్కలు పెద్ద ఎత్తున తిరుగుతున్నాయని, రాత్రి సమయంలో పిల్లలు బయటికి రావడానికి భయపడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, కృష్ణ, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం దివ్యాంగులకు అండగా ఉంటుంది

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్








**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం స్థానిక వికలాంగుల పునరావాస కేంద్రంలో "బ్రింగ్ ఏ స్మైల్" ఫౌండేషన్ తరపున 26 మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల కోసం జిల్లాలోని 7 వికలాంగుల పునరావాస కేంద్రాలు (నైబర్ హుడ్ సెంటర్లు ) గొప్ప సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కేంద్రాల్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. కేంద్రాల్లో ఏవైతే అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా శనివారం బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడూ దివ్యాంగుల సేవలో ముందుంటుందని, వారి సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంలో కూడా ఇలాగే కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగేంద్ర, అడిషనల్ డిఆర్డిఓ భీమయ్య, బ్రింగ్ ఏ స్మైల్ ప్రతినిధులు రాజశేఖర్, వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

